# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

**LMD COLONY KARIMNAGAR**

## CAREER DEVELOPMENT CENTRE

## Simply JITH Investment Corporation Pvt Ltd

# ముగ్గురు శ్రీ చైతన్య విద్యార్థులకు ఉద్యోగాలు

**తిమ్మాపూర్:** శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయి. కళాశాలలో సింప్లీ జేఐటీహెచ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కళాశాలలో మెకానికల్ విభాగంలో ఫైనలియర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 25న నిర్వహించిన డ్రైవ్‌లో విక్రమ్‌రెడ్డి, లీరాధర్, జీవన్ ఎంపిక కాగా డిజైన్ ఇంజినీర్‌గా ఉద్యోగంలో ఈ నెల 26న చేరారని ప్రిన్సిపాల్ చలం తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల మెకానికల్ విభాగం హెచ్‌వోడీ, కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్(సీడీసీ) ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, సీడీసీ కోఆర్డినేటర్ సుధాకర్, లెక్చరర్లు అభినందించారు.

**Sakshi: 30-03-2015**

# మెకానికల్ విద్యార్థుల ఎంపిక

**తిమ్మాపూర్ :** శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న ముగ్గురు మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు 'సింప్లి జేఐటీహెచ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ'కి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. మార్చి 25న నిర్వహించిన ఇంటర్వ్యూలో వి. విక్రంరెడ్డి, బి లీలాధర్, వి జీవన్ ఎంపిక కాగా, 26న డిజైన్ ఇంజినీర్‌గా ఉద్యోగాల్లో చేరారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మెకానికల్ విభాగాధిపతి, కెరియర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, సీడీసీ కోఆర్డినేటర్ కె సుధాకర్, మెకానికల్ బృందం అభినందించింది.

**Namaste: 30-03-2015**